## 710

దేవా నా దేవా నన్నేల విడిచితివి నన్ను రక్షింపవు - నా మొరను వినవేల ॥దేవా॥

1. బదులేల చెప్పవు - అది బాధలో వున్నాను - మానవుడనే - కాదు దేవా దేవా - నా దేవా మంటి పురుగును దేవా ॥దేవా॥
2. ప్రజలెల్ల నన్ను చూచి - పరిహాస మాడెదరు - నాకు దూరము కాకు దేవా - నాదేవా - నన్ను విడువకుమో దేవా ॥దేవా॥
3. భాషాను వృషభము బలమైన సింహాలు - వన్య మృగములు నన్ను వెంటాడే దేవా - నాదేవా నన్ను విడువకుమో దేవా ॥దేవా॥

- ఆచార్య ఆరార్కేమూర్తి

## 711

బ్యూలా దేశము నాది సుస్థిరమైన పునాది - కాలము స్థలము లేనిది సుందర పురము - నందనవనము ॥బ్యూలా॥

1. స్ఫటిక నది తీరము నాది అన్నిటిలో ఘనం అనాది - అపశృతి లేని రాగములు అలరెడు పురము యేసుని వరము ॥బ్యూలా॥
2. జీవ వృక్ష ఫల సాయము నాది దేవుని మహిమ స్పర్శవేది - మరణం బాధేలేనిది - అమరుల పురము మంగళకరము ॥బ్యూలా॥

- ఆచార్య ఆరార్కేమూర్తి

## 712

మనసా మనసా నీకిది తెలుసా-మానవ జీవిత వరసా - మానని జీవి రభస ॥మనసా॥

1. ప్రేమామయుడు - యేసుని శుభకర నామమందు మోక్షము దొరుకును - విశ్వసించి పరలోక ప్రేమను - నిత్యము పొందుట నీ విధియే ॥మనసా॥
2. పాప శాప భారములన్నిటిని - పారద్రోల వ్రేలాడే సిలువపై - పుణ్య రక్త ధారలు కార్చిన - గణ్యుడు యేసే నీ శరణ్యం ॥మనసా॥

- ఆచార్య ఆరార్కేమూర్తి



## 713

యేసు ప్రభు నీ చరణం నా ఆత్మకు శరణం ॥యేసు॥

1. నీ ప్రేమ కథా శ్రవణం నీ శుభ నామ స్మరణం - నా జీవన తరుణోపాయం నాయాత్రకు నిరపాయం ॥యేసు॥
2. నీ దివ్య సిలువ మరణం నానవ్య జీవ కిరణం - నీ శాంతి కాంతి నిలయం - నా హృది నీ దేవాలయం ॥యేసు॥

- ఆచార్య ఆరార్కేమూర్తి

## 714

యేసుని వదనము అందమని-యేసునివచనము మధురమని-యేసుని చరణమే శరణమని - యేసు చెంతకు వచ్చితిని - హల్లెలూయా... (4) హల్లెలూయని పాడితిని

1. యేసుని సిలువే విలువయని - యేసుని రక్తమే విజయమని - యేసే పునరుత్థానమని - వాసిగ యేసుని నమ్మితిని ॥హల్లె॥
2. పాపిని నను రక్షించెనని - శాపము బాపిన దేవుడని - పరమునకు నను చేర్చునని త్వరపడి యేసును చేరితిని ॥యేసు॥

- ఆచార్య ఆరార్కేమూర్తి

## 715

తంబుర నాద స్వరముల తోడ తగు విధిని నిను భజన చేతు అంబరంబున కెగెసే పాటలు హాయిగ పాడెద పాడెద

1. సితార స్వర మండలములతో - శ్రీకర నిను భజన చేతు -ప్రతి దినమున నీ ప్రేమ గాథను - ప్రస్తుతించి పాడెద పాడెద
2. మృదంగ తాళ ధ్వనులతో - మృత్యుంజయ నిను భజన చేతు -ఉదయ సాయంత్రముల యందు - హోసన్నా యని పాడెద పాడెద